హోలీ.. ఆనంద కేళీ


ఇల్లెందురూరల్: సీఎస్పీ బస్తీలో...

ఆనంద కేళీ.. హోలీ సంబురాలు అంబరాన్నంటాయి. ఏటా మాదిరిగానే వసంత రుతువును ఆహ్వానిస్తూ కేరింతలు, ఆనందోత్సాహాల మధ్య శుక్రవారం అన్నివర్గాల ప్రజలు హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పలుచోట్ల కామదహనం నిర్వహించారు. ఏజెన్సీ గ్రామాలలో మహిళలు వీధుల్లోకి వచ్చి రంగులు చల్లుకుంటూ డప్పు వాయిద్యాలతో సంబురాల్లో పాల్గొని సంప్రదాయ నృత్యాలు చేశారు. పలు గ్రామాలలో యువకులతోపాటు యువతులు సైతం హోలీ వేడుకల్లో కోడిగుడ్లు కొట్టుకుంటూ రంగులు చల్లుకుంటూ సరదాగా గడిపారు. పలుచోట్ల మార్వాడీలు తమ సంప్రదాయ పద్ధతుల్లో దాండియా నృత్యాలతో పండుగను ఘనంగా జరుపుకున్నారు. రాధాకృష్ణ ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. డీజే పాటలు, డప్పు చప్పుళ్లతో నృత్యాలు చేస్తూ ఆనందంగా హోలీని ఆస్వాదించారు. పలుచోట్ల ఆలయాల్లో రాధాకృష్ణుల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. – సాక్షి నెట్‌వర్క్


ఇల్లెందు: సింగరేణి కాలనీలో... చిన్నారుల కేరింతలు


కొత్తగూడెంటౌన్: రామవరం పంజాబ్‌గడ్డ బస్తీలో..


ఇల్లెందు: పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో హోలీ సంబురాలు


టేకులపల్లి: కోయగూడెం గ్రామంలో హోలీ వేడుకలో ఎమ్మెల్యే కనకయ్య దంపతులు


జూలూరుపాడు: కాకర్లలోని వేణుగోపాలస్వామి ఆలయంలో... భక్తులు


పాల్వంచరూరల్: సూరారం గ్రామంలో...


టేకులపల్లి: హోలీ వేడుకలో సీఐ సురేష్


ఇల్లెందురూరల్: తిలక్‌నగర్‌లో డప్పు వాయిద్యాలతో నృత్యం చేస్తున్న యువత


కొత్తగూడెంటౌన్: చిట్టి రామవరంలో...


పాల్వంచరూరల్: కేశవాపురం గ్రామంలో...


జూలూరుపాడులో చిన్నారులు


సుజాతనగర్: కోమటపల్లి గ్రామంలో...


చుంచుపల్లి: రంగులు చల్లుకుంటున్న దృశ్యం


విద్యానగర్‌లో...


ఇల్లెందురూరల్: మొండితోగు చెరువుకట్ట ఏరియాలో


పాల్వంచ: ప్రభుత్వాస్పత్రి వద్ద వేడుకల్లో డీసీహెచ్‌ఎస్ రవికుమార్, వైద్యులు, సిబ్బంది


సుజాతనగర్‌లో రంగులు చల్లుకుంటున్న యువకులు


జూలూరుపాడు: అనంతారంలో.. హోలీ సందడి


టేకులపల్లి: బొమ్మనపల్లి తులిశ్యాతండాలో హోలీ వేడుకలు

క్లుప్తంగా

బాధిత కుటుంబానికి సాయం


నిత్యావసరాలు అందజేస్తున్న స్నేహితులు

జూలూరుపాడు: భేతాళపాడు గ్రామ పంచాయతీ పంతులుతండాకు చెందిన బానోత్ రాందాస్ పూరిల్లు ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో కాలిపోయింది. శుక్రవారం రాందాస్ కుటుంబాన్ని పడమటనర్సాపురం గ్రామ పంచాయతీ దండుమిట్టతండాకు చెందిన కాంగ్రెస్ నాయకుడు హరీష్ కుమార్, భేతాళపాడుకు చెందిన తన స్నేహితులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి ఒక క్వింటా బియ్యం, నిత్యావసరాలు, రూ.3 వేలు నగదును అందజేశారు. కార్యక్రమంలో బానోత్ నరేష్, బానోత్ తులసీరామ్, ఆంగోత్ శివకుమార్, గుగులోత్ సుందర్, బానోత్ కిరణ్, బానోత్ రమేష్, రైస్ మిల్లు శివ, గుగులోత్ వీరబాబు, ఆంగోత్ శోభన్, మూడు నవీన్, గుగులోత్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జేపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

భేతాళపాడు గ్రామ పంచాయతీ పంతులతండాకు చెందిన బానోత్ రాందాస్ అగ్నిబాధిత కుటుంబానికి శుక్రవారం జేపీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఇడుపుల రాజు నిత్యావసరాలను పంపిణీ చేశారు. రాందాస్ కుటుంబానికి సరుకులతోపాటు, దుస్తులు, దుప్పట్లను రాజు అందజేశారు. కార్యక్రమంలో నరసింహారావు, పాండు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్ల్‌మార్క్స్‌తోనే శ్రామికవర్గానికి విముక్తి


కార్ల్‌మార్క్స్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

సింగరేణి(కొత్తగూడెం): పెట్టుబడిదారి దోపిడీ నుంచి శ్రామిక వర్గానికి విముక్తి మార్గం చూపిన వ్యక్తి కార్ల్‌మార్క్స్ అని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు. శుక్రవారం కొత్తగూడెంలోని సీపీఎం కార్యాలయంలో కార్ల్‌మార్క్స్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మార్క్స్ మృతి చెంది 142 సంవత్సరాలు అయినా ప్రస్తుతం ఉన్న సమాజ పరిణామ క్రమంలో చెక్కుచెదరని మార్క్సిజం సిద్ధాంతాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మార్క్స్ జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆయన జీవించి ఉన్న కాలంలో అనేక మంది తాత్వికవేత్తలు అనేక రకాలుగా సమాజాన్ని వర్ణించారని, సమాజంలో ఉన్న సమస్యలు వెలుగును తీశారని ఆ సమస్యల పట్ల రకరకాల పరిష్కార మార్గాలు చూసినప్పటికీ 23 సంవత్సరాల యుక్త వయస్సులో ఉన్న కార్ల్‌మార్క్స్ సమాజాన్ని పరిశీలించటం కాదని, వ్యవస్థనే మార్చాలని అభిప్రాయం వ్యక్తం చేసినట్లు చెప్పారు. దోపిడీ విధానంపై క్యాపిటల్ గ్రంథాన్ని ప్రపంచానికి అందజేసిన మహోన్నత వ్యక్తి కార్ల్‌మార్క్స్ అని కొనియాడారు.

రేషన్ దుకాణానికి రక్షణ కరువు


గంగారంలో రక్షణ లేని రేషన్ షాపు భవనం

టేకులపల్లి: నిరుపేదలకు రేషన్ బియ్యాన్ని అందించే రేషన్ షాపుకి రక్షణ లేకుండా పోయింది. టేకులపల్లి మండలం గంగారం పంచాయతీలో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే డీఆర్‌డిపో (రేషన్ షాప్)కు ప్రహరీ లేదు. ఈ భవనంలో స్టాక్, ఫర్నిచర్, రికార్డులు ఉంటాయి. ఇంత విలువైన సామగ్రి రక్షణ విషయంలో సంబంధిత శాఖ అధికారులు నిర్లక్ష్యంగా ఉండటం గర్హనీయం. షాపులో చోరీ జరిగితే ఎవరు బాధ్యులు అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గంగారం డీఆర్ డిపోకు ప్రహరీ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

భక్తిశ్రద్ధలతో స్వామి కల్యాణ క్రతువు


స్వామివారి కల్యాణం తిలకిస్తున్న భక్తులు

సుజాతనగర్: శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవ స్వామి కల్యాణాన్ని స్థానిక చెన్నకేశవస్వామి ఆలయంలో శుక్రవారం కనుల పండువగా నిర్వహించారు. భక్తులు గ్రామం నుంచి తలంబ్రాలను దేవాలయం వరకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. మండపంపై ప్రత్యేక అలంకరణతో కొలువు తీరిన చెన్నకేశవస్వామి, శ్రీదేవి, భూదేవిలకు వేదపండితులు కంజర్ల సత్యనారాయణ చారి ఆధ్వర్యంలో కల్యాణ క్రతువును నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కళ్యాణం సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ఘనంగా రాధాకృష్ణుల కల్యాణం


కొమరారంలో రాధాకృష్ణుల ఉత్సవ విగ్రహాలతో ప్రదర్శనగా వస్తున్న భక్తులు


నాయకులగూడెంలో రాధాకృష్ణుల కల్యాణం జరిపిస్తున్న పురోహితుడు

ఇల్లెందురూరల్: కొమరారం, నాయకులగూడెం గ్రామాలలో భక్తిశ్రద్ధలతో రాధాకృష్ణుల కల్యాణ మహోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం సంప్రదాయబద్ధంగా ముత్తైదువులు మేళతాళాలతో గ్రామంలో ప్రతీ ఇంటికి వెళ్లి బొట్టుపెట్టి రాధాకృష్ణుల కల్యాణానికి ఆహ్వానించారు. వేదపండితులు శాస్త్రోక్తంగా వేదమంత్రోచ్ఛారణలతో రాధాకృష్ణుల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. పలువురు దంపతులు స్వామివారి తరుపున పెద్దలుగా ఆసీనులై కల్యాణ క్రతువును జరిపించారు. పలువురు రైతులు ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లకు ప్రభలను ఏర్పాటు చేసుకొని డప్పు నృత్యాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు.


కల్యాణం తిలకిస్తున్న భక్తులు

వేణుగోపాల స్వామి దేవాలయంలో..

జూలూరుపాడు: హోలీ పర్వదినం సందర్భంగా శుక్రవారం రాత్రి కాకర్ల, జూలూరుపాడు, కరివారిగూడెం గ్రామాల్లోని శ్రీవేణుగోపాల స్వామి ఆలయాల్లో స్వామి వారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కాకర్ల గ్రామ సమీపంలో గల పాలగుట్టపై స్వయంభుగా వెలిసిన శ్రీ రుక్మిణీ సహిత సంతాన వేణుగోపాల స్వామి కల్యాణాన్ని ఆలయ కమిటీ, శ్రీకృష్ణ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో పూజారులు ఫణి రాజాచార్యులు, లక్ష్మణా చార్యులు శాస్త్రోయుక్తంగా నిర్వహించారు. శ్రీరుక్మిణీ అమ్మవారికి పట్టు వస్త్రాలను ఉడుతా కృష్ణారావు, సుజాత దంపతులు సమర్పించారు. విద్యుత్ దీపాల వెలుగుల్లో వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ స్వామి కల్యాణం కనుల పండువగా జరిగింది. శ్రీకృష్ణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వెంకటరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఢిల్లీ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకుడు లేళ్ల వెంకటరెడ్డి, అల్లాడి నరసింహారావు, చీమలపాటి భిక్షం, దుద్దుకూరి మధుసూదన్‌రావు, పొన్నెకంటి సతీష్ కుమార్, మాలోత్ మంగీలాల్ నాయక్, యల్లంకి చిన్న నాగేశ్వరరావు, నర్వనేని పుల్లారావు, దొండపాటి వాసు, ఆలయ కమిటీ సభ్యులు చావా వెంకటరామావు, ఉడుతా వెంకటేశ్వరరావు, రాచబంటి వెంటకనర్సయ్య, అల్లాడి లింగారావు, వందనపు సత్యనారాయణ, సున్నం ప్రసాద్ పాల్గొన్నారు.

నిరుపయోగంగా యువజన శిక్షణ కేంద్రం..

- అనువైన నిర్మాణం.. మార్పుతో సత్ఫలితం
- ఐటీఐ కళాశాలకు కేటాయిస్తే ప్రయోజనం
- స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌గానూ రూపాంతరం
- అధికారులు స్పందించాలంటున్న స్థానికులు


ఇల్లెందులోని యువజన శిక్షణ కేంద్రం

ఇల్లెందురూరల్: నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడమే లక్ష్యంగా నిర్మించిన భారీ భవనం నిరుపయోగంగా మారింది. అందులో నెలకొల్పిన యువజన శిక్షణ కేంద్రం సరైన రీతిలో శిక్షణ శిబిరాలు నిర్వహించక అబాసుపాలైంది. ఫలితంగా భారీ వ్యయంతో నిర్మించిన భవనం ప్రభుత్వ సంబంధిత సభలు, సమావేశాలకే పరిమితమైంది. విశాలమైన గదులతో ప్రయోగాత్మక శిక్షణ, సెమినార్ల నిర్వహణకు అనువుగా ఉన్న నిర్మాణాన్ని ప్రభుత్వ ఐటీఐ కళాశాలకు కేటాయిస్తే మరింత ప్రయోజనం చేకూరే అవకాశం ఉంది. ఆ దిశగా ఉన్నతాధికారులు పరిశీలించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

భారీ హంగులతో నిర్మాణం..

ఇల్లెందుకు సమీపంలో సుదిమళ్ల గ్రామపంచాయతీ పరిధిలో రూ.20 కోట్ల వ్యయంతో 2012లో కేంద్ర ప్రభుత్వం భారీ భవనం నిర్మించింది. ఆ భవనంలో ఐటీడీఏ పర్యవేక్షణలో యువజన శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పింది. ఏకకాలంలో మూడు, నాలుగు బ్యాచ్‌లకు పలు అంశాలపై వృత్తి నైపుణ్య శిక్షణ ఇచ్చేలా విశాలంగా తరగతి గదులు, డిజిటల్ తరగతి గదులు, ప్రొజెక్టర్ల ఏర్పాటు, కంప్యూటర్ ల్యాబ్, వసతి గదులు ఇలా అన్ని సౌకర్యాలతో యువజన శిక్షణ కేంద్రం రూపుదిద్దుకుంది.

ప్రారంభంలో వరుస శిక్షణలు..

యువజన శిక్షణ కేంద్రం ప్రారంభించిన కొత్తలో కంప్యూటర్, ఎలక్ట్రీషియన్, ప్లంబింగ్, మిషన్, టైలరింగ్, బైక్ మెకానిక్ తదితర విభాగాలలో శిక్షణ ఇచ్చారు. ఇక్కడ శిక్షణ పొందిన వారిలో అనేక మంది స్వయం ఉపాధి పొందుతున్నారు. కానీ యువజన శిక్షణ కేంద్రాల నిర్వహణను ఐటీడీఏ ఉన్నతాధికారులు స్వచ్ఛంద సంస్థలకు అప్పగించడంతో కేంద్రాల ఏర్పాటు లక్ష్యం పక్కదారి పట్టిందన్న విమర్శలు ఉన్నాయి. కేంద్రంలో పలు అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు చూపి వారికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లుగా రికార్డులలో నమోదు చేసుకొని ప్రభుత్వానికి నివేదించడం.. రాయితీ పొందడం జరుగుతూ వస్తోంది. కానీ వాస్తవంగా ఏ ఒక్కరికీ ఉపాధి అవకాశాలు లభించలేదన్న విషయాన్ని శిక్షణ పొందిన యువకులే బహిరంగంగా ఆరోపణలు చేశారు. నాటి నుంచి అరకొరకగా.. నామమాత్రపు శిక్షణ శిబిరాలు నిర్వహిస్తూ భారీ వ్యయంతో నిర్మించిన యువజన శిక్షణ కేంద్రాన్ని నిరుపయోగంగా మారుస్తున్నారు.

సభలు.. సమావేశాలు.. శిక్షణలు..

ఐటీడీఏ పర్యవేక్షణలో కొనసాగిన యువజన శిక్షణ కేంద్రాన్ని స్వచ్ఛంద సంస్థకు అప్పగించడంతో క్రమంగా నిర్వీర్యమవుతూ వచ్చింది. చివరకు కుల సంఘాలు, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల సమావేశాలు, సభలు, ఉపాధ్యాయుల శిక్షణ, అభినందన సమావేశాలకే పరిమితమవుతోంది. యువజన శిక్షణ కేంద్రంలో శిక్షణ శిబిరాల నిర్వహణ క్రమంగా తగ్గుముఖం పట్టడంతో గదులు, విలువైన సామగ్రి బూజు పట్టి పాడైపోతున్నాయి.

ఐటీఐ కళాశాలకు కేటాయిస్తే..

విద్యార్థి సంఘాలు, రాజకీయ పక్షాల దశాబ్దాల పోరాట ఫలితంగా తాజాగా ఇల్లెందుకు ఐటీఐ కళాశాల మంజూరైంది. కానీ కాలేజీ నిర్మాణానికి పది ఎకరాల స్థలం అవసరం. ప్రస్తుతం రెవెన్యూ అధికారులు పలుచోట్ల ప్రభుత్వ స్థలాన్ని అన్వేషించే పనిలో పడ్డారు. అయితే ఈవిద్యా సంవత్సరం నుంచే కళాశాలను ప్రారంభించాలని సూచిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. దీనికోసం సంబంధిత అధికారులు తాత్కాలిక పద్ధతిలో భారీ భవనం కోసం వెతుకుతున్నారు.

ఇదిలా ఉండగా పట్టణానికి అతి సమీపంలో ప్రధాన రహదారి వెంట అన్ని హంగులతో నిర్మించబడి ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్న యువజన శిక్షణ కేంద్రాన్ని ఐటీఐ కళాశాలకు కేటాయిస్తే భారీ భవనం సద్వినియోగం అవుతుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఐటీఐ కళాశాలలను స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లుగా తీర్చిదిద్దుతామని గతంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో నిరుపయోగంగా ఉన్న యువజన శిక్షణ కేంద్రం పూర్తిస్థాయిలో వినియోగంలోకి వచ్చే అవకాశం ఉంది.

ఐటీఐకి కేటాయించాలి..



సుదిమళ్లలో ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్మించిన యువజన శిక్షణ కేంద్రాన్ని ఐటీఐ కళాశాలకు కేటాయించాలి. తద్వారా గతంలో ప్రభుత్వం ప్రకటించిన విధంగా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌గానూ రూపాంతరం చేసి మరింతగా ఆధునీకరించాలి.

– వాంకుడోత్ విజయ్, విజయలక్ష్మీనగర్

ఉన్నతాధికారులు పరిశీలించాలి..



ఇల్లెందుకు ఐటీఐ కళాశాల మంజూరు వరం లాంటిది. సత్వరమే ప్రారంభించేందుకు యువజన శిక్షణ కేంద్రాన్ని ఉన్నతాధికారులు పరిశీలించాలి. ఐటీఐ కళాశాలగా తీర్చిదిద్దితే స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌గా ఉపయోగపడుతుంది.

– భట్టు రమేష్, ఇందిరానగర్